హుస్నాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి పొన్నం,మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి

చేర్యాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ నాయకులు

తొగుట : వెంకట్రావుపేటలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు ఎంగలి నరేందర్

మిరుదొడ్డిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న అంబేద్కర్ సంఘం సభ్యులు

కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్‌శ్రీనివాస్‌రెడ్డి , ఇతర అధికారులు

మద్దూరు: ధూళిమిట్ట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్నగ్రామస్తులు

హుస్నాబాద్‌టౌన్: హుస్నాబాద్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న దళిత జేఏసీ చైర్మన్ బత్తుల చంద్రమౌళి తదితరులు

రాయపోల్ : అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ దండో శివరాజ్

కొమురవెల్లి : మల్లిఖార్జునుడి సన్నిధిలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ తలారి కీర్తనాకిషన్

అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని జిల్లాలోని పలు ప్రాంతాల్లో పలు సంఘాలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

- సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, ఏప్రిల్, 14

మర్కూక్‌లో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దుబ్బాకలో పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత

గజ్వేల్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

కోహెడ : అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేస్తున్న ఎంపీపీ కీర్తి

సిద్దిపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాసంలో అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట కమాన్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్

ములుగు: ఉద్యాన విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళుర్పిస్తున్న వీసీ నీరజా ప్రభాకర్

సిద్దిపేట కమాన్ : అంబేద్కర్ జయంతి పాల్గొన్న జిల్లా బీసీ సంఘం నాయకులు కొమ్ము ఉమేశ్‌యాదవ్

సిద్దిపేట : అంబేద్కర్ జయంతి పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి, మున్సిపల్ సిబ్బంది

గజ్వేల్ : కొడకండ్లలో మహనీయుల జయంతోత్సవాల్లో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి

ఉద్యమనేతకు ఘన నివాళి

పోల్కంపల్లి యాదగిరి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, నేతలు

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 14 : ప్రజా సేవకుడిగా, ఎంపీటీసీగా చివరి శ్వాస ఉన్నంత వరకు పనిచేసిన కుకునూరు పల్లి మాజీ ఎంపీటీసీ పోల్కంపల్లి యాదగిరి సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. అదివారం కుకునూరు పల్లిలో పోల్కంపల్లి యాదగిరి విగ్రహాన్ని ఎఫ్ డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, మండల ప్రజలను ఉద్యమం వైపు అడుగులు వేసేలా నడిపించిన మాజీ ఎంపీటీసీ పోల్కంపల్లి యాదగిరి లేని లోటు తీరనదని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నాడు.పీఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రైతు పరమేశ్ కుటుంబానికి రైతుబీమా అందజేస్తాం

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 14 : కుకునూరుపల్లికి చెందిన యువ రైతు పాల పరమేశ్ గౌడ్ ఆప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడంతో ఏప్రిల్ 14న అయ్యో అన్న దాతలు అనే శీర్షికతో 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితం కావడంతో జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ స్పందించారు. రైతు పరమేశ్‌గౌడ్ పేరు మీద 0.05 గుంటల భూమి ఉందని అతను రైతుబీమా దరఖాస్తు చేసుకున్నాడని తెలిపారు. రైతు పరమేశ్ నామినీగా తన భార్య ప్రమీల పేరు పొందపరిచాడని సంబంధిత ఫైల్ అతి త్వరలో ప్రాసెస్ చేయించి రూ.5లక్షల రైతు బీమా అందజేస్తామని 'నమస్తే తెలంగాణ'కు వివరణ ఇచ్చారు.

కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ మనుచౌదరి

బెజ్జంకి/కోహెడ ఏప్రిల్ 14 : మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ మనుచౌదరి ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూ చించారు. ఆయన వెంట పీడీ డీఆర్డీ జయదేవ్, అడిషనల్ డీఆర్డీ మధు, ఏపీఎం నర్సయ్య, సీసీ సారయ్య, సిబ్బంది ఉన్నారు.

కోహెడలో..

కోహెడ ఏప్రిల్ 14 : ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మిన రైతులకు వారం రోజులలోగా రైతుల ఖాతాలలో డబ్బులు జమ అవుతాయని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎమ్.మను చౌదరి అన్నారు. ఆదివారం మండలంలోని శనిగరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాని ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది, రైతులతో మాట్లాడారు.

ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

హుస్నాబాద్, ఏప్రిల్ 14: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను నిరసిస్తూ హుస్నాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో దీక్షా కార్యక్రమం చేపట్టారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామ్‌గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్కారంలో మద్యం పట్టివేత

గజ్వేల్, ఏప్రిల్ 14 : మండల పరిధిలోని అక్కారంలో అనుమతి లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పట్టి నరేశ్ కిరాణ దుకాణంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించి మద్యం పట్టుకున్నారు. పోలీసుల దాడుల్లో 16.8 లీటర్ల బీర్లు, విస్కీ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

సామాజిక సేవలో ముందుండాలి

గజ్వేల్, ఏప్రిల్ 14: సామాజిక సేవా కార్యక్రమాల్లో క్లబ్ తరపున ప్రతి ఒక్కరూ ముందుండాలని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. ఆదివారం గజ్వేల్‌లో జరిగిన వాసవి క్లబ్,ఆర్యవైశ్య మహిళ విభాగం ప్రమాణస్వీకార మహోత్సవానికి విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, , ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం

హుస్నాబాద్, ఏప్రిల్ 14 : హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల్లోని అటవీప్రాంతాల్లో వన్యప్రాణుల సంరక్షణపై అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి ఆరోపించారు. వేసవిలో అడవి జంతువుల సంరక్షణ కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నప్పటికీ వాటిని వినియోగించుకుండా ఖర్చులు మాత్రం రాస్తున్నారని విమర్శించారు. నీటి గుంతలు తీయకుండానే తీసినట్లు లెక్కలు రాసుకొని నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఈ అంశంపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గజ్వేల్, ఏప్రిల్ 14 : గజ్వేల్ 33కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని బంగ్లావెంకటాపూర్ విద్యుత్ లైన్ నిర్వాహణ పనుల కారణంగా సోమవారం సాయంత్రం 4గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ మారుతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లైన్ల మరమ్మతుల పనుల కారణంగా ధర్మారెడ్డిపల్లి, ఎల్కల్, బేగంపేట, మజీద్‌పల్లి, బంగ్లావెంకటాపూర్, నెంటూర్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నారు. ఈ విషయాన్ని రైతులు, ప్రజలు గమనించాలన్నారు.

కిక్కిరిసిన మల్లన్న క్షేత్రం

గంగరేగు చెట్టు ఆవరణలో భక్తుల రద్దీ

చేర్యాల, ఏప్రిల్ 14: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రాన్ని ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.స్వామి వారి బ్రహ్మోత్సవాలు గత ఆదివారం ముగిసినప్పటికీ మల్లన్న క్షేత్రానికి భక్తుల రాక మాత్రం తగ్గలేదు. సుమారు 20 వేల మంది భక్తులు ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు మొక్కులు చెల్లించుకున్నట్లు ఆలయవర్గాలు తెలిపాయి. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడిబియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు తీర్చుచున్నారు. మరికొందరు భక్తులు స్వామి వారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మరికొందరు రాతిగీరల వద్ద ప్రదక్షిణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు చేశారు. ఈవో ఏ.బాలాజీ, కమిటీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి, ఏఈవోలు గంగా శ్రీనివాస్, బుద్ధి శ్రీనివాస్, ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్, డైరెక్టర్లు, భక్తులకు సేవలందించారు.

అ'పూర్వ' సమ్మేళనం..

హు స్నాబాద్ పట్టణంలోని ఆదర్శ ఉన్నత పాఠశాలలో 2003-04విద్యాసంవత్సరంలో ఎస్ఎస్సీ పూర్తి చేసిన విద్యార్థుల బృందం ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. హుస్నాబాద్ పట్టణంలోని శ్రీదుర్గా బంకెట్ హాల్‌లో కలుసుకొని వేడుకలు చేసుకున్నారు.

-హుస్నాబాద్, ఏప్రిల్ 14

కొండపాక మండలంలోని దుద్దెడ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 1999-2000 విద్య సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు దాదాపు 24 ఏండ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు.

-కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 14

తిమ్మాయ్యపల్లిలో మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

బెజ్జంకి, ఏప్రిల్ 14 : మండలంలోని తిమ్మాయ్యపల్లిలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్రాసింగ్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ శివారెడ్డి ఇటీవల మృతిచెందగా, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

మతోన్మాద, అవకాశవాద పార్టీలను ఓడించాలి

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 14 : భువనగిరి లోకసభ ఎన్నికల్లో మతోన్మాద, అవకాశవాద పార్టీలను ఓడించి, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాళ్ల బండి శశిధర్ కోరారు. ఆదివారం ధూళిమిట్ట మండల కేంద్రంలో ఓట్ల సత్యనారాయణ అధ్యక్షతన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్ మా ట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల నిరుద్యోగం, పేదరికం, ఆకలి పెరిగిపోయాయని అన్నారు. దేశం వెనకబాటుకు ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. అవకాశవాద రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు భాస్కర్, జిల్లా కమిటీ సభ్యుడు చొప్పరి రవికుమార్, నాయకులు పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారుల ఇండ్లలో సోదాలు

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్14 : ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లి, లింగాపూర్ గ్రామాల్లో సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు ప్రభుత్వ అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం చేస్తున్న వడ్డీవ్యాపారుల ఇండ్లల్లో మద్దూరు పోలీసులు ఆదివారం సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ యూనుస్ ఆహ్మద్‌ఆలీ మాట్లాడుతూ బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన జంగిటి మనోజ్ అనే వ్యక్తి ఇంట్లో అప్పు పత్రాలతో కూడిన ఓ డైరీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీంతో అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. లైసెన్స్ లేకుండా వడ్డీవ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన జగ్గం రామస్వామి ఇంట్లో సోదాలు నిర్వహించగా, 11 బీరు సీసాలు లభ్యమైనట్లు తెలిపారు. దీంతో అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కార్మికుల హక్కులను విస్మరించాయి..

సిద్దిపేట అర్బన్/సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 14 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను పూర్తిగా విస్మరించాయని, కార్మికుల పరిరక్షణ కోసమే పార్లమెంట్ బరిలో నిలవాలని నిర్ణయించుకున్నట్లు భవన నిర్మాణ రంగం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం అన్నారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని కొండ భూదేవి గార్డెన్‌లో జరిగిన బీఎన్ఆర్‌కే ఎస్ జిల్లా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. కార్మిక చట్టాలను హక్కులను కాపాడుకోవాలంటే కార్మిక నాయకుడిగా బరిలో నిలవడమే మార్గమన్నారు. మెదక్ పార్లమెంట్ అ భ్యర్థిగా బరిలో ఉంటానని కార్మికులు ఏకతాటిపైకి వచ్చి తనకు మద్దతు తెలపాలని కోరారు.

సిద్దిపేటలో మర్వాడీ యూనివర్సిటీ సేవా కేంద్రం

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 14: మర్వాడీ యూనివర్సిటీ కోర్సులు, సమస్త సమాచారాన్ని సిద్దిపేట జిల్లా, పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఇక నుంచి సిద్దిపేట కేంద్రంగా అందిస్తామని యూనివర్సిటీ ప్రతినిధులు రాజేశ్‌కుమార్ పటేల్, చౌదరి తెలిపారు. సిద్దిపేట హౌసింగ్ బోర్డు వద్ద యూనివర్సిటీ సేవా కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

దుబ్బాక,ఏప్రిల్ 14 : ఇంటి స్థలానికి (ప్లాట్‌కు) డబ్బు చెల్లించిన, రిజిస్ట్రేషన్ చేయక పోవడంతో బాధిత వ్యక్తి మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద సంఘటన దుబ్బాక మండలం గంభీర్‌పూర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. దుబ్బాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాక మండలం గంభీర్‌పూర్‌కు చెందిన నీరటి రాజశేఖర్ (33) సిద్దిపేటకు చెందిన ఎండీ. సలీం, ఎంఏ బాసీత్‌ల వద్ద సిద్దిపేట పట్టణంలో సర్వే నెంబర్ 1994లో స్మార్ట్ సిటీ వెంచర్‌లో ప్లాట్ నెంబర్ 20లో 150 చదరపు గజముల ఇంటి స్థలాన్ని (ప్లాట్)ను కొనుగోలు చేశాడు. ఇందుకు గజం రూ.11,600ల చొప్పున కొనుగోలు చేశాడు. ఆ ప్లాట్‌కు సంబంధించిన పూర్తి డబ్బులు రూ.22.40 లక్షలు చెల్లించాడు. డబ్బులు చెల్లించి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ వారు ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో రాజశేఖర్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఆదివారం ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య స్వర్ణలత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గంగరాజు తెలిపారు.